REGD. NO. H 18

విడి ప్రతి 0–30 పై.

11–10–68 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 40

రైసుమిల్లు సామానులు
—తక్కువధరకు లభించును—
సాధు నారాయణరావు అండ్ కో.,
సంతపేట :: నెల్లూరు.
ఫోన్: 417
బాల్ బేరింగులు— బెల్టులు, కోతమిషన్‌బ్లేడు విక్రేతలు.

**WANTED**
* * *
A part or full time Stenographer and a clerk with knowledge of accounts.
CONTACT :-
R. L. REDDY,
Nawabpet,
NELLORE-2.

## ఎన్ని ప్రమాదాలు! ఎన్ని చావులు!!

# ఎ. బి. ఎం. గోడకూలి వృత్తపుణ్యానికి 8 మంది స్త్రీలు, పిల్లల ఆహుతి!


ఘోరమైన ప్రమాదం! దారుణమైన సంఘటన!! హృదయాలను ద్రవీభూతం చేసిన సన్నివేశం!!!

మొన్న 30 తేది నెల్లూరులో ఒక గోడ కూలి వృత్తపుణ్యానికి 8 అమాయక ప్రాణాలు ఆహుతి అయ్యాయి. పాపం! వాళ్ళందరూ స్త్రీలు, పిల్లలు కావడం మరీ విచారాన్ని కల్గించేవిషయం. రాళ్ళక్రింద పడి, అక్కడికక్కడే పచ్చడైపోయ్యారు. ఇందులో ఒక కుటుంబంవారే నలుగు రున్నారట!

మా విలేఖరి

ఆరోజు మధ్యాహ్నం వెంకటేశ్వర టాకీసులో మున్సిపాలిటీ పవిత్రమైన వీడో చిత్రం ప్రదర్శిస్తుంటే, వీరందరూ ఆ మేటినీచూచి పోతున్నారట. అక్కడూరు బస్‌స్టాండులో, లేక స్టోరుహవుస్ పేటలో తెలియదు. ఆ సమయంలో పెద్ద వర్షం కురిసి అప్పుడేవెలసి సన్నచినుకులు పడు తున్నవి. బస్‌స్టాండుఇవతల రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద నడుములలోతు నీళ్ళు నిల్చి వున్నవి. దాటిపోవడానికి వీల్లేదు. అప్పుడే వీళ్ళు ఆ ప్రదేశానికి చేరారు. పోనువిగ్రహము– అండర్‌బ్రిడ్జిమధ్య, రోడ్డుకు ఉత్తరంగా, ఏ. బి. ఎం. హైస్కూలు కాంపౌండు గోడక్రింద నడచివెళ్ళా, గోడచివరన, రైల్వేస్టేషన్‌రోడ్డు గేటుసమీపంలో నిల్చున్నారు. అక్కడనుండి ఇక దాటలేక నిల్చున్నారో, లేక చినుకులకు ఆచ్ఛాదనగా వుంటుందని నిల్చున్నారో, కారణం ఏమోగాని, వాళ్ల నిల్చున్నచోటవున్న ఆ కాంపౌండుగోడ విరగబడడం, ఆ బొంత రాళ్లక్రింద వీళ్ళుపడి నలిగిపోవడం అంతా క్షణంలో జరిగిపోయింది. ఎవ్వరూ రక్షించే వ్యవధికూడాలేదు. ఎస్. ఐ. శ్రీ విజయరామరావు సిబ్బందితో ప్రమాద స్థలానికి హుటాహుటిన పరుగెత్తాడు. శవాలను చూడవలసివచ్చిందేకాని, ఏ ఒక్కరి ప్రాణమూ కాపాడే అవకాశం లేకపోయింది. 7 మంది అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు; ఒక్కరు మాత్రం ఆస్పత్రి సమీపంలోకి పోయేసరికి మర ణించారు. ఇద్దరుమాత్రం గోడ కూలడం చూచి, పరుగెత్తి చిన్నదెబ్బలతో బయట

—తరువ 7 వ పేజీలో



కూలిపోయి ఎనిమిదిమందిని బలిగొన్న ఎ. బి. ఎం. కాంపౌండుగోడ—ఈ దారుణదృశ్యాన్ని చూస్తున్న వేలాదిప్రజ



గోడ ప్రమాదంలో దుర్మరణంపాలైన స్త్రీలు, పిల్లలశవాలు—ఆస్పత్రిలో

# అసంతృప్తివర్గం అదృశ్యం

## ఆదరణపొందని నాయకుల హితోక్తులు!

ఏమైనా రాష్ట్రకాంగ్రెస్‌లో అసంతృప్తి వర్గంపేర క్రితం రెండుమూడు సంవత్సరాలనుంచి చలామణి అవుతున్నటువంటిది క్షీణించడమేకాక అదృశ్యమవుతున్నదని చెప్పవచ్చును.

ఇటీవల ఈ వర్గానికి నాయకుడైన ప్రముఖ రాజకీయవేత్త ఇక్కడికివచ్చి తమ అనుయాయులతో మంతనాలు జరిపి నప్పుడు, ఈ విషయంస్పష్టపడిపోయింది. అఖిలభారత రాజకీయ పరిస్థితిదృష్ట్యా, ఈ రాష్ట్రంలోకూడా తమవర్గంవారంతా రాష్ట్ర నాయకత్వానికి ఎదురుదిరగాలని ఆయన చేసిన హితోక్తులకు ఏమాత్రం ఆదరణ లభ్యంకాలేదనీ, ఆయనే స్వయంగా రంగంలోకిదిగి ప్రత్యక్ష మార్గదర్శకత్వానికి పూనుకొననిదే, తాము చేతులు కాల్చుకో దలచుకోలేదనీ వీరంతా ఏకోన్ముఖంగా తెలియజేశారనీ తెలుస్తున్నది.

ఇందుకు ఒక ముఖ్యమైన కారణం లేక పోలేదు. బ్రహ్మానందరెడ్డిగారు, కాంగ్రెస్ వ్యవస్థకు సంబంధించిన ఎన్నికల్లో అనుసరిస్తున్న విధానంఫలితమే ఇదనవచ్చును. ప్రతిజిల్లాలోకూడా, అసంతృప్తి వర్గానికి చెందినవారిని కలుపుకోపోయేటందుకు వీలు ఆయన కల్పించారు. వీరిలో యోగ్యులైన వారిని, సమర్థులైనవారిని అనవసరంగా అసంతుష్టులనుచేయక, వారికి నిజంగా బలమున్న ప్రాంతాల్లో వారి ప్రత్యేక స్థానాన్ని గుర్తించారు. ఈ విధంగా వ్యక్తిగతంగా వీరంతా నాయకత్వానికి సన్నిహితులయ్యే వాతావరణాన్ని కలిగించారు. ఇందువల్ల, తమ సహచరుల్లోనే కొందరికి అసంతృప్తి అసంతుష్టికలిగినా అది తప్పం సరిగా బ్రహ్మానందరెడ్డిగారు భావించారు.

అసంతృప్తివర్గం ప్రముఖుల్లో ఇలాంటి మార్పుకలిగి, ఏ పరిస్థితిలోను వారు కాం

మా హైదరాబాదు విలేఖరి

గ్రెసునుండి వైతొలగకుండా వుండడంలో బి. వి. రాజుగారిపాత్ర, కృషికూడా గమనార్హమైనది. బ్రహ్మానందరెడ్డి, రాజు గారలు ఈ ఆశయంతో కృషి చేయడానికి కొక బలమైనవుద్దేశం, రాష్ట్రరాజకీయాల్లో స్థిరమైన పరిస్థితి కొనసాగడమేనని వేరే చెప్పనక్కరలేదు. ఇలాంటి స్థిరమైనపరిస్థితి పైనే బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వపు ప్రతిష్ఠ ఆధారపడివుంది. అఖిలభారత స్థాయిలో ఆయన గణనీయమైన స్థానంలో నుండడానికికూడా కారణమదే. ఇది రాష్ట్రానికెంతవరకు తోడ్పడుతున్నదనేది వేరే విషయం. మన రాష్ట్రం ఆర్థికంగా మంద కొడిస్థితికి దిగజారడానికి కారణాలు ఎంతో బలీయమైనవి వేరే చాలావున్నాయి.

అసంతృప్తివర్గం విచ్ఛిన్నమయిందని చెప్పినంతమాత్రాన అసంతృప్తి కలవారు, లేకనికాదు. దామోదరం సంజీవయ్య గారు ఇప్పటికీ బ్రహ్మానందరెడ్డిగారికి కూడా దూరంగానే వున్నారనుకొన వచ్చును. ఇందుకు ప్రధానకారణం ఆయన వ్యక్తిగతంగా ఇందిరాగాంధీ అనుచరుడు కావడం కావచ్చును. లేదా మిగతా అసంతృప్తివర్గ నాయకులవలె, ఉదాహరణకు, కొత్త రఘురామయ్య, రాజీపడే స్వభావం ఆయనది కాకపోవడం కావచ్చును. సంజీవయ్యగారు ప్రస్తుతం, అఖిలభారత స్థాయిలో హరిజనులు ఇతర సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సమీకరణలో నిమగ్నులైవున్నారు. ఇలాంటి సమీకరణకు దేశంలో వివిధవర్గాలు ఇటీవల కృషిచేస్తున్నాయి. ఒకటి భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరుగుతున్నది. వీరు క్రితంమాసంలో మైనారిటీవర్గాల సదస్సు పేర ఒకటి ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించారు. దీని ప్రధానోద్దేశం, ఆ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో, మైనారిటీవర్గాల బలాన్ని పొందడమే కావచ్చును. అలాగే జనసంఘంలాంటి రైటిస్టుపార్టీలు ఇంకా

—తరువ 2 వ పేజీలో

అన్ని రకాలలో క్రొత్తదనానికి పేరు సార్థకము చేసికున్నది

# నవీన్ వస్త్రాలయ

CLOTH MERCHANTS

ట్రంకురోడ్డు (టెలిఫోన్ : 838) నెల్లూరు

# గాంధీజీవద్దకు మనం నిజంగా వెళ్లగలమా?

గాంధిజయంతి ప్రపంచమంతటా జరిగింది. లోకానికి ఆయన ఒక గొప్ప సందేశాన్ని అందజేసెను గనక లోకులు ఆయనకు అనేకవిధాల ఋణపడివున్నారు. వారాయనను స్మరించడం సహజమే.

మనమెందుకు ఆయనను స్మరించవలెను అనేది పెద్దప్రశ్న. ఆయనతో మన అవసరం తీరిందిగనక ఆయనను మనం అవలికి నెట్టివేశాం. మళ్ళీ ఆయనతో మనకు పనివున్నదా?

**వారం వారం**

స్వరాజ్య సంగ్రామ సమయంలో ప్రథమంగా మహాత్ముడే మనలను నమ్మింపించాడు. మనకై తాను ఏది మంచి అని భావించాడో అందుకై ఒంటరిగానైనా పోరాడుతానన్నాడు. ఆయన రంగంలోకి రాకముందు రాజకీయాలలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఆదరించిన మితవాదులుండేవారు; తప్పు కన్పిస్తే బ్రిటిష్‌వారినైనా లెక్క చేయక వారు విమర్శించేవారు; కాని బ్రిటిష్‌వారిక్కడ వుండడమే అనగా మనపై అధికారాన్ని చలాయించడమే తప్పని ఒక్క మహాత్ముడే అనగలిగినాడు. ఆ తర్వాత ఆయనను అనుసరించి అనేకమంది శూరులు, ధీరులు ఆయన పలుకును ప్రచారం చేశారు. ఉద్యమం సాగినకొలదీ, ఎప్పటికప్పుడు మళ్లీ వీరిలో అనేకులు మితవాదులవుతూవచ్చారు. ఉద్యమాన్ని తీవ్రతరం–తీవ్రతమం చేయడానికి మళ్ళీ మహాత్ముడే పూనుకోవలసివచ్చింది.

దండి సత్యాగ్రహం, వ్యష్టి సత్యాగ్రహం, క్విట్ ఇండియా - వీటన్నిటికీ ఈయనే సారథి.

రథంలో నీవే సాగిపో, కాని సారథ్యాన్ని కృష్ణార్పణం చేయుము - అని ప్రాజ్ఞులైనవారు కర్మయోగానక్తులకు హితబోధ చేస్తూవుంటారు. ఆ విధంగా, స్వరాజ్యం వచ్చేవరకూ మన నాయకులు-మహావివేకులు- సారథ్యాన్ని గాంధికిచ్చి, రథాలలో తామే కదలివచ్చారు.

విజయం వచ్చిన తర్వాత మనంగానీ మన నాయకులుగానీ ఆయన బోధలవట్ల ధ్యానం వుంచలేదు. ఇక మన మ్యూజియంలో గాంధి వుండవలసిందేగాని నవభారత నిర్మాణానికి అతడి ఉపదేశాలు ఏమంత పనికిరావని భావించాము. పైకి ఆ మాట చెప్పేధైర్యంవచ్చే లోగానే మన బండారం బయటపడింది.

మూడు ప్రణాళికలైనపిదప, భూనాసోద్యమాలైన తదుపరి, నాల్గవప్రణాళిక వేయలేక చతికిలబడి, నానా సమస్యలు ఎదుర్కొగా తట్టుకోలేక, ఎవరైనా మనలను ఈ ఊబిలోనుండి బయటపడవేస్తే బాగుండునుకాబోలు అనుకుంటూవుండగా ఈ గాంధి శతాబ్దివచ్చింది.

అందులో ఈసారి గాంధిజయంతిని గొప్పగా జరుపుకుంటున్నాము. కాని ఆయన వద్దకు నిజంగా వెళ్లగలమా?

ఆనాడు ఆయన మనవద్దకువచ్చాడు. ఈనాడు మనం ఆయనవద్దకు వెళ్లవలెను Clean గా, పరిశుభ్రంగా వుండవలెనని గాంధి ఆదేశం.

ఈ ఒక్కటి మనం అనుసరిస్తేచాలును. ఈ దేశం బాగుపడుతుంది. లేకుంటే

— తరువ 11 వ పేజీలో

## శతజయంతి సభ


# నెల్లూరులో గాంధీజీని తలంచింది ఒక రేబకరు– 'ఇన్‌కన్' వారు!

'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు'–అనే సామెత మాదిరిగా ఇంగ్లీషులో మా 'Devil quotes Bible'– అనేమాట వాకటివున్నది. ఇప్పుడు మనందమాంతం వొక్కసారిగా నిద్రమేల్కొని అవులించినట్లుగా–గాంధీ శతజయంతి 'జాతర' పేరుతో గాంధీ పేరెత్తడమూ అట్లనే వున్నది.

గాంధీవట్ల ఇన్నేళ్లుగా మనం అనుసరించిన వంచనా శిల్పాన్ని తెలంగాణా కవి 'కాళోజీ'గారు ఏనాడో వొక వ్యంగ్య గేయంలో ఎత్తిచూపాడు.

"ఓ గాంధీ<br>
ఇంకేమి కావాలె?<br>
ఇంకేమిచేయాలె?<br>
బ్రతికినన్నాళ్లు నిను<br>
బాపు అని పిలిచితిమి<br>
బతికిపోయిననిన్ను<br>
జాతిపిత జేసితిమి.<br>
పెక్కు తంగులనిన్ను<br>
చెక్కి నిలవేసితిమి<br>
వేడ్కతో ఇంటింట<br>
వ్రేలాడదీసితిమి.<br>
నీ పేరుతో టోపి<br>
నిత్యమై పోయినది<br>
నీ మాట మాటునన<br>
మా మాట పలికితిమి<br>
నీ అడుగులనుబాపి<br>
మా అడుగు వేసితిమి.<br>
ఏ నాడో నినుమేము<br>
'పీను'గా జేసితిమి<br>
ఎవనిచేతనో నీవు<br>
పీనగుట చూచితిమి,<br>
నీ నీడగా మెలిగి<br>
నిండార వెలిగితిమి..."

—తరువ 11 వ పేజీలో



జీవించివుంటే నూరవజన్మ దినోత్సవాన్ని జరుపుకోవలసిన గాంధీజీ

# సోషలిస్టు కామన్వెల్తు ఎక్కడున్నది?

**లోకవృత్తం**

సోషలిస్ట కామన్వెల్త్ రక్షణకై రష్యా పూనుకునేది తథ్యమేనట. ఐతే అది– ఆ సో. కా– ఎక్కడున్నది? ప్రపంచమంతలో రష్యా ప్రతినిధిని ఈ సవాల్ ఎవరూ చేయలేదు. కొన్నిమాటల వాడకానికి– అవి అర్థంలేనివైనావరే– ప్రపంచం అలవాటుపడి మొద్దుబారిపోయింది.

స్వీడెన్, నార్వే, డెన్మార్క్ వంటి సీమలు కలిస్తే సోషలిస్ట కామన్వెల్త్ అవుతుంది.

అమెరికా, ద. వియత్‌నాం, ద. కొరియా మళ్ళీ మార్షాడితో తాయ్‌వాన్ (రెండవ చైనా) కలిస్తే అమెరికా కామన్వెల్త్ అవుతుందేమో?

అట్లే రష్యా, బల్గేరియా, హంగరీ, తూర్పుజర్మనీ, పోలాండ్ సీమలు కలిస్తే రష్యా కామన్వెల్త్ అవుతుందేమో?

సోషలిస్ట కామన్వెల్త్ ఆ ప్రాంతాన ఎన్నటికైనావస్తే మార్షల్ టిటో ద్వారా వస్తుంది; డుబ్చెక్ ద్వారా వస్తుంది.

డుబ్చెక్ రాజ్యాన్ని రష్యా మింగదలచినది, కాని వాతాపి కథ అవుతుందేమో?

టిటో సీమను రష్యా మింగవలెనని సంకల్పించివున్నది; దాని పర్యవసానం ప్రస్తుతం ఊహించవలెను.

డుబ్చెక్ ప్రయోగాన్ని రష్యా అనిర్వదించివుంటే, నిజంగానే సోషలిస్ట కామన్వెల్తు పెంపుకు సాయపడేది. కాని, మొగ్గలోనే దానిని తుంచివేసి, సోషలిస్ట కామన్వెల్తు ప్రయోగకక్షణచేసి, దానినరక్షిస్తామనడం రష్యన్ కే చెల్లును.

రెండవపార్టీలేని ఎన్నికలుపెట్టి దానిని ప్రజాస్వామికమంటారు. అట్టి ఎన్నికల ద్వారా వచ్చినదానిని పార్లమెంటంటారు. గుడ్డిలోకం ఆ పదజాలాలకి లొంగిపోయి తన పార్లమెంటేరియన్లను ఆ పార్లమెంటుకు పంపిస్తూవుంటుంది– ప్రజాతంత్ర జ్ఞాన వినిమయం కోసమట!

రష్యాకు తెలిసిందల్లా ఆ నాటి జార్. ఈ నాటి రెడ్ జార్! ఈ నాటి రాజ్యం

—తరువ 10 వ పేజీలో


IN THE COURT OF THE DISTRICT MUNSIFF AT WANAPARTY

O. P. No. 2 of 1968.

Present: Sri P. C. Madduleti Reddy, B. A., B. L.,
District Munsiff - Wanaparty.

BETWEEN:—

S. Balaswamy & 7 others legal heirs of the deceased Shankar Ratnaiah of Wanparty —Petitioners.

AND

(1) The Executive Engineer P. W. D. R & B. Wanaparthy.
(2) The Manager, Hyderabad State Bank; Branch : Wanaparthy.
(3) The Manager Reserve Bank of India, Public Debt Office - Bombay —Respondents.

Cause title: Application for grant of succession certificate U/Sec: 372 of the Indian Succession Act.

To: All concerned.

Whereas the above named petitioners have applied to this court for grant of succossion certificate in the name of Petitioner No. 1. S. Balaswamy to draw Rs. 1617—24 n. p. from the respondents which were due to his deceased father Shankar Ratnaiah who died on 3—3—68 notice is given hereby to appear in this court on 15—10—68 at 11 A. M. and file objections if any, otherwise the case will be proceeded as per law.

(By order of the Court.)

—K. MUTHYAL REDDY, B. A., LL. B.
Advocate for petitioners - Wanaparthy.

